ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉక్రెయిన్ సంక్షోభానికి దౌత్య మార్గాల ద్వారానే శాంతియుత పరిష్కారం లభిస్తుందని శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి సహకారం అందిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు .

2. డ్రగ్స్ భూతాన్ని పూర్తిగా తరిమికొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తోందని హోమ్ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

3. ఢిల్లీలోని యమునా నదిపై విహారయాత్ర నౌకా సేవలను కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు ప్రారంభిస్తారు.

4. ఐదు మ్యాచ్‌ల వన్డే క్రికెట్ సిరీస్‌లో భాగంగా హామిల్టన్‌లో ఈరోజు జరిగే మూడో వన్డే లో భారత్ జట్టు న్యూజిలాండ్ జట్టుతో తలపడుతుంది.

PM MODI - UKRAINE

ఉక్రెయిన్ సంక్షోభానికి దౌత్య మార్గాల ద్వారానే శాంతియుత పరిష్కారం లభిస్తుందని శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి సహకారం అందిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు .నిన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో మోడి టెలిఫోన్ ద్వారా ఉక్రెయిన్ తాజా పరిణామాలపై చర్చించారు. ఈ వివాదానికి చర్చలు, దౌత్య మార్గాల ద్వారా మాత్రమే శాంతియుత పరిష్కారం లభించాలనే భారత వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే అన్ని ప్రయత్నాలకు తన వంతు సహకారం అందించడానికి భారత్

సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు. అలాగే వివిధ రంగాలలో భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే చర్యలపై ఇద్దరు నాయకులు చర్చించారు.

NSD

NT. AMIT SHAH-GUJARAT

యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ భూతాన్ని పూర్తిగా తరిమికొట్టేందుకు ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తోందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి గుజరాత్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అహ్మదాబాద్‌లో జరిగిన సభలో మాట్లాడిన షా...ఈ సంవత్సరం డిసెంబర్ 1వ తేదీ , నుండి 1033 నంబర్‌తో టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ ,కంట్రోల్ రూమ్ అందుబాటులోకి వస్తుందని ప్రకటించారు. డిసెంబర్ 1 తర్వాత ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు , వినియోగం కనిపిస్తే 1033 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో 1,400 కోట్లకు పైగా విలువైన దాదాపు 30 ప్రజా సంక్షేమ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వాడజ్ ప్రాంతంలోని రామపిర్ నో టెక్రా మురికివాడ వాసుల కోసం పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన ఇళ్లతో పాటు 9,000లకు పైగా ఇళ్లు, 16 దుకాణాల కేటాయింపునకు కంప్యూటరైజ్డ్ డ్రా నిర్వహించారు.

NSD

JAISHANKAR - RUSSIA FM

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న సాయంత్రం రష్యా విదేశాంగ మంత్రి సెర్గే లావ్‌రోవ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రధానంగా ఉక్రెయిన్ సంఘర్షణ, కొనసాగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలపై కేంద్రీకృతమైందని జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ఇద్దరు నాయకులు రష్యా-భారత్ ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన ప్రస్తుత అంశాలతో పాటు, తదితర ప్రాంతీయ , అంతర్జాతీయ విషయాలపై చర్చించారు.

NSD

YAMUNA CRUISE SERVICE

ఢిల్లీలోని యమునా నదిపై విహారయాత్ర నౌకా సేవలను కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పాల్గొంటారు.నదిలోని సోనియా విహార్-జగత్‌పూర్ ప్రాంతంలో అభివృద్ధి చేసిన ఈ ప్రాజెక్టు నదీ ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించడం తో పాటు సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించినడాని . జాతీయ జలమార్గాన్ని విహార నౌకల కోసం ఉపయోగించుకోవడంలో ఇదొక ముఖ్యమైన ముందడుగు అని మంత్రిత్వ శాఖ తెలిపింది. IWAI అధికారుల సమక్షంలో గత నెలలో క్రూయిజ్ నౌక విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా ఢిల్లీ ప్రజలకు, పర్యాటకులకు యమునా నదిపై అవగాహన పెరుగుతుందని భావిస్తున్నారు.

NSD

INDIA - LEBANON

భారత్, లెబనాన్ దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాలను రాజకీయ-భద్రతా, ఆర్థిక, సామాజిక-సాంస్కృతిక రంగాలలో మరింత బలోపేతం చేసే మార్గాలపై చర్చలు జరిపాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.మొదటి భారత్-లెబనాన్ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు న్యూఢిల్లీలో జరిగాయి. దీనికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీప్రియ రంగనాథన్, లెబనాన్ విదేశాంగ శాఖ సెక్రటరీ జనరల్ అబ్దెల్ సత్తార్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఫార్మాస్యూటికల్స్ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవాలని , అలాగే పరస్పర ఆసక్తి గల ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఈ చర్చలు భారత్-లెబనాన్ ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయడానికి దోహదపడతాయని ఆ శాఖ వెల్లడించింది.

NSD

NT. COP31 CLIMATE SUMMIT

టర్కీలోని అంటాల్య వేదికగా COP31 సదస్సు ప్రారంభమైంది. వాతావరణ చర్యలు, నిధులు, బలహీన వర్గాల రక్షణ కోసం పిలుపునిస్తూ తొలి రోజు ముగిసింది. మురత్ కురుమ్, క్రిస్ బోవెన్ నేతృత్వంలో టర్కీ, ఆస్ట్రేలియాలు సంయుక్త అధ్యక్ష బాధ్యతలను అధికారికంగా చేపట్టాయి. క్లైమేట్ ఫైనాన్స్ వర్క్ ప్రోగ్రామ్‌తో సహా పలు అంశాలపై ఎజెండాను ఖరారు చేశారు. అయితే, నిధులు, 1.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత లక్ష్యంపై ఇంకా భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్నాయి. పర్వత ప్రాంతాల వాతావరణ ముప్పునకు ప్రాధాన్యత ఇవ్వాలని నేపాల్ కోరింది. ఆర్థిక సహాయం పెంచాలని ఆఫ్రికా దేశాలు డిమాండ్ చేశాయి. 1.5°C పరిమితికి కట్టుబడి ఉండాలని పసిఫిక్ ప్రతినిధులు కోరారు. తొలి రోజు చర్చలలో క్లైమేట్ ఫైనాన్స్ ప్రోగ్రామ్ చేర్చడం పురోగతిని సూచించినప్పటికీ, నిధులపై స్పష్టత రాలేదు .

NSD

DELHI CM-LPG CYLINDERS

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఈరోజు అర్హులైన కుటుంబాలకు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లను పంపిణీ చేయనున్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా సబ్సిడీ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా పాల్గొంటారు.మరోవైపు, పంజాబ్‌లో పంట వ్యర్థాల దహనం, వాయు కాలుష్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయాలు చేస్తోందని బీజేపీ నేతలు విమర్శించారు.

NSD

India and European Union

ఏడవ భారత్-ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్య సమీక్షా సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ సిబి జార్జ్ , ఐరోపా సమాఖ్య జియోఎకనామిక్స్ అండ్ ఇంటర్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇష్యూస్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ మాట్టి మాసికాస్ సంయుక్తంగా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. భారత్-ఈయూ సంబంధాలలో ఉన్న

సానుకూల ధోరణిని ఇరువర్గాలు స్వాగతించాయి. వాణిజ్యం, పెట్టుబడుల సహకారాన్ని పెంపొందించే దిశగా జరుగుతున్న ప్రయత్నాలను సమీక్షించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ముఖ్యంగా, భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని సకాలంలో అమలు చేయడంపై చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను మరింత బలపేతం చేసేలా ఈ సమావేశం సాగిందని ఆ శాఖ తెలిపింది.

NSD

PT USHA-IOA

భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, అథ్లెట్ పీటీ ఉష అథ్లెట్స్ కమిషన్ సభ్యురాలిగా ఎంపికవడంలో విఫలమవడంతో, మళ్లీ IOA అధ్యక్షురాలయ్యే అవకాశాలు కోల్పోయారు. అవుట్‌స్టాండింగ్ మెరిట్ కోటా కింద నలుగురు మహిళా అభ్యర్థులను ఎన్నుకునే పోటీలో ఉష ఐదవ స్థానంలో నిలిచారు. అంజు బాబీ జార్జ్, రాణి రాంపాల్, డోలా బెనర్జీ, సైనా నెహ్వాల్ విజయం సాధించగా, కేవలం నాలుగు స్థానాలు మాత్రమే ఉండటంతో ఉష ఎన్నిక కాలేకపోయారు. దీంతో డిసెంబర్ 5న జరగనున్న IOA అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను ఉష కోల్పోయారు. IOA అథ్లెట్స్ కమిషన్‌లో పురుషుల విభాగంలో గగన్ నారంగ్, యోగేశ్వర్ దత్, విజేందర్ సింగ్, కమలేష్ మెహతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

NSD

----

talks with Russia and Ukraine

అబుదాబిలో ఈరోజు అమెరికా శాంతి ఒప్పందం దిశగా ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేందుకు రష్యా, ఉక్రెయిన్‌లతో చర్చలు ప్రారంభించనుంది. కాల్పుల విరమణ పర్యవేక్షణ, వివాదాలు, యుద్ధానంతర భద్రతా హామీలపై ఈ చర్చలు ప్రధానంగా దృష్టి పెట్టనున్నాయి. ఈ శాంతి ప్రక్రియలో జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్, ఇటలీలతో పాటు నాటో, ఐరోపా సమాఖ్య వంటి యూరోపియన్ భాగస్వామ్య దేశాలను భాగస్వామ్యం చేయాలని వాషింగ్టన్ ప్రణాళిక వేసింది. భవిష్యత్తులో మళ్లీ సంఘర్షణలు తలెత్తకుండా నిరోధించే మార్గాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు.

అయితే, చర్చల విస్తరించడానికి రష్యా అంగీకారం ఇంకా రావాల్సి ఉంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా, ఉక్రెయిన్ నాయకుల సమావేశానికి సంబంధించి ఎలాంటి గడువును ఇంకా నిర్ణయించలేదు. ఈ చర్చలు ఉక్రెయిన్ సంక్షోభానికి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు.

NSD

TRUMP-MIDTERM POLLS - TRUMP - IRAN WAR

అమెరికాలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఓటమికి ఇరాన్ యుద్ధం, పెట్రోల్ ధరల పెరుగుదల, ప్రజాదరణ లేని అభ్యర్థులే కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఇరాన్‌తో సైనిక పరంగా యుద్ధం ముగిసిందని , భవిష్యత్తులో యుద్ధాన్ని మరింత పెంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ, యుద్ధం పట్ల ప్రజల్లో అసంతృప్తి ఉందని అంగీకరించినప్పటికీ, ఇరాన్ అణు ఆయుధాలు పొందకుండా నిరోధించడానికే ఈ చర్య తీసుకున్నట్లు చెప్పారు.

NSD

IMD - WEATHER

అండమాన్ నికోబార్ దీవులు, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. రాగల రెండు రోజుల పాటు బీహార్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర, మిజోరం రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది .అలాగే, ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

MEN'S CRICKET

పురుషుల క్రికెట్‌లో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ వేదికగా ఈరోజు జరిగే మూడో వన్డే లో భారత్ జట్టు న్యూజిలాండ్ జట్టుతో తలపడుతుంది.. ఈ మ్యాచ్

భారత కాలమానం ప్రకారం ఉదయం 7 గంటల 30 నిమిషలకు కు ప్రారంభం కానుంది. ఆక్లాండ్, వెల్లింగ్టన్లలో జరిగిన తొలి రెండు వన్డేలను భారత్ విజయవంతంగా గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో కూడా గెలిస్తే మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే భారత్ సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది.

NSD

JEETENDRA NP-II 09.11.2026
PT USHA-IOA

Indian Olympic Association (IOA) president and legendary athlete PT Usha has suffered a huge setback in her bid to get re-elected as IOA chief after failing to make it to the electoral college as a member of the Athletes Commission. Usha could not get elected today as one of the four female Sportsperson of Outstanding Merit (SOM) candidates to the IOA electoral college, finishing fifth in an acrimonious and contentious poll, with allegations of interference flying thick and fast. According to the results declared by the IOA Electoral officer, Usha finished fifth in the poll for Sportswomen of Outstanding Merit - Female (SOM), upstaged by Anju Bobby George, Rani Rampal, Dola Banerjee and Saina Nehwal, and thus failed to get elected as only four spots were available. As of now, Usha is no longer eligible to retain the post of IOA President when the polls are conducted on December 5. The IOA Athletes Commission includes eight positions -- four male and four female -- reserved for Sportspersons of Outstanding Merit. On Saturday, Olympic medallists Gagan Narang, Yogeshwar Dutt and Vijender Singh, along with table tennis legend Kamlesh Mehta, were all elected unopposed as male Sportspersons of Outstanding Merit.

IANS/PTI/0003HRS

JEETENDRA NP-II
09.11.2026
NT. COP31 CLIMATE SUMMIT

The first day of COP31 in Antalya, Türkiye, concluded with calls for urgent climate action, increased adaptation finance and stronger protection for vulnerable communities. Türkiye and Australia formally took over the

summit's joint presidency, led by Murat Kurum and Chris Bowen. Negotiators finalised the conference agenda, including the Climate Finance Work Programme, but differences over adaptation funding and the 1.5-degree Celsius temperature target remained unresolved. The opening day saw Nepal call for mountain-related climate risks to be prioritised, African nations push for greater financial support, and Pacific representatives insist that the world must maintain its commitment to the 1.5°C temperature limit. COP31's opening day reflected the growing divide between the urgency of the climate crisis and the pace of international negotiations. While the inclusion of the Climate Finance Work Programme marked progress, unresolved disagreements over adaptation finance highlighted the challenges facing the summit.

NET/0203HRS

JEETENDRA NP-I
09.11.2026
NT. AMIT SHAH-GUJARAT

Union Home and Cooperation Minister Amit Shah today urged citizens to work together to make Gujarat a drug-free state by December 2028, stressing that the government has adopted a 'Zero Tolerance' policy to completely eradicate the drug menace threatening the future of young people. Addressing a gathering in Ahmedabad, Shah announced that a toll-free helpline and control room at 1033 would become operational from December 1, 2026. He called upon citizens, parents and teachers to report any instances of drug sale or consumption in their surroundings by calling 1033 after December 1, 2026. He inaugurated and laid foundation stones for around 30 public welfare projects worth over ₹1,400 crore, undertaken by the Ahmedabad Municipal Corporation and the Ministry of Road Transport and Highways, in the Gandhinagar Lok Sabha constituency. Chief Minister Bhupendra Patel, Minister-in-Charge Rushikesh Patel, Minister of State for Urban Development Darshna Vaghela, Mayor Hitesh Barot, MPs Hasmukh Patel and Dinesh Makwana, and Nikol MLA and State BJP President Jagdish Vishwakarma attended the inauguration and foundation stone-laying ceremonies of various public welfare projects.The Union Home Minister conducted a computerised draw for over 9,000 houses and 16 shops, including permanent houses built under the Pradhan Mantri Awas Yojana for residents of the Ramapir No Tekra slum area in Vadaj.

ANI/0233HRS

SHUKLA MP-I
10.11.2026
INDIA - LEBANON

India and Lebanon have reviewed the entire gamut of bilateral relations and discussed ways to further strengthen it across political-security, economic and socio-cultural pillars. The first India-Lebanon Foreign Office Consultations was held at New Delhi yesterday. It was co-chaired by Secretary (CPV & OIA) in External Affairs Ministry, Sripriya Ranganathan and Secretary-General of lebanese Ministry of Foreign Affairs and Emigrants, Abdel Sattar Issa. Both sides identified cooperation in trade and investment, digital public infrastructure and pharmaceuticals, as priorities. They also discussed regional and international issues of mutual interest. Both countries share warm and cordial bilateral relations, across the pillars of Political, Economic and Cultural domains. External Affairs Ministry said that the discussions held today will contribute in further strengthening of India-Lebanon bilateral partnership.

CB/Suparna/0354

SHUKLA MP-I
10.11.2026

DELHI CM-LPG CYLINDERS

Delhi Chief Minister Rekha Gupta will distribute free LPG cylinders to eligible families today. The grant amount will be transferred directly into beneficiaries' bank accounts through Direct Benefit Transfer (DBT). Food and Supplies Minister Manjinder Singh Sirsa will also attend the event. Earlier, spokespersons for the ruling BJP hit out at the AAP for doing politics over stubble burning incidents in Punjab and deterioration in air quality in north India.

CB/IANS/0400

SHUKLA MP-I 10.11.2026

YAMUNA CRUISE SERVICE

Union Minister of Ports, Shipping and Waterways Sarbananda Sonowal will launch the recreational river cruise service along the Yamuna in Delhi today. Lieutenant Governor Taranjit Singh Sandhu and Delhi Chief Minister Rekha Gupta will also be present on the occasion. Developed along the Sonia Vihar-Jagatpur stretch of the river, the initiative aims to promote river-based tourism and offer visitors a new recreational experience in the national capital. Ministry of Ports, Shipping and Waterways said that the development of the recreational river cruise service in Delhi marks an important step towards harnessing the potential of this National Waterway for recreational navigation and river-based tourism. It said that ahead of the launch, trial runs of the cruise vessel were successfully conducted last month in the presence of senior officials from Inland Waterways Authority of India and the Delhi Government. The initiative is expected to offer Delhi residents and tourists a unique experience while fostering greater public engagement with the Yamuna.

CB/SHIVANG/0404

SHUKLA MP-II
10.11.2026

MEN'S CRICKET

In Men's Cricket, India will take on hosts New Zealand in the third One Day International of the five-match series at Seddon Park in Hamilton, today. The match is scheduled to begin at 7:30 AM Indian Standard Time.India have already won first two games of the series in Auckland and Wellington. Another victory would give India an unassailable lead with two games remaining.The hosts need a win in Hamilton to stay in contention, while India have the opportunity to settle the contest with two matches still to play.The 4th ODI between India and New Zealand is scheduled for Friday.

CB/VISHAL/NET/0421

SHUKLA MP-I
10.11.2026

IMD - WEATHER

India Meteorological Department has forecast heavy rainfall over

Andaman and Nicobar Islands, Tamil Nadu, Puducherry and Karaikal today. Met Department has predicted thunderstorm accompanied with lightning over Bihar, Nagaland, Manipur, Tripura and Mizoram for the next two days. Weather agency said that strong surface winds are likely to prevail over Coastal Andhra Pradesh today.

CB/SHIVANG/0431

SHUKLA MP-1
10.11.2026
PM MODI - UKRAINE

Prime Minister Narendra Modi held a telephone conversation with Ukrainian President Volodymyr Zelenskyy yesterday.During the conversation, President Zelenskyy shared his perspective on the latest developments related to the ongoing conflict. During the telephonic conversation, Prime Minister reaffirmed India's human-centric approach and reiterated India's consistent position that the conflict must be resolved through dialogue and diplomacy. Mr Modi conveyed India's readiness to contribute to all efforts aimed at peaceful resolution of the conflict. The two leaders also discussed measures to further strengthen India-Ukraine bilateral cooperation in various sectors for the mutual benefit of the people of both countries.

CB/Anand/Suparna/0500

SHUKLA MP-I
10.11.2026

JAISHANKAR - RUSSIA FM

External Affair Minister Dr S Jaishankar spoke with Russia's Foreign Minister Sergey Lavrov over phone yesterday evening. In a social media post, Dr Jaishankar said that their conversation focused on the Ukraine conflict and ongoing diplomatic initiatives. The two leaders also discussed current issues of Russia-India cooperation, as well as relevant regional and international affairs.

CB/Suparna/0510

JEETENDRA NP-II
09-11-2026

TRUMP-MIDTERM POLLS

US President Donald Trump attributed Republican losses in the

midterm elections to the Iran war, rising petrol prices and unpopular candidates, while defending the military action against Iran and ruling out further escalation. In an interview, he acknowledged public dissatisfaction with the war but said preventing Iran from acquiring nuclear weapons justified the action. Trump also distanced himself from the election results, citing his personal popularity and campaign efforts. Defending his economic policies, he pointed to employment figures, stock market gains and factory investments, predicting further improvements in the coming months. He also claimed that Iran had been close to reaching a deal before the election and said countries under US protection would reimburse Washington for its war costs. However, the transcript contained no confirmation from those countries or response from Iran regarding his claims.

IANS/2253HRS

SHUKLA MP-II 10.11.2026

TRUMP - IRAN WAR

US President Donald Trump told reporters that he believes the war in Iran is effectively over militarily, suggesting that at least for now he is not prepared to resume the bombardment that caused reverberations across the global economy. The President made a surprise visit to the White House briefing room after meeting with Qatar's Prime Minister, Sheikh Mohammed bin Abdulrahman bin Jassim Al Thani yesterday. He added that Iran has been decapitated but said he is still looking to make sure there is a long-term solution to ensuring that Iran's nuclear programme is defanged.It was some of Trump's most definitive comments about moving away from his threat to resume strikes on Iran after the US midterm elections had passed. The president's Republican Party lost both chambers of Congress to Democrats in last week's elections. The elections were shadowed by dissatisfaction among the American electorate over the eight-month-old war, which has led to a surge in fuel prices that's impacted nearly ever sector of the global economy.

BIMAL/PTI /0535

JEETENDRA NP-II

India and European Union

India and European Union yesterday reviewed the full spectrum of bilateral

partnership and progress in implementing the Joint Comprehensive Strategic Agenda. The 7th India- EU strategic partnership review meeting was held in New Delhi. It was co-chaired by the Secretary (West) in the External Affairs Ministry Sibi George and Deputy Secretary-General for Geoeconomics and Interinstitutional Issues of the European Union Matti Maasikas. Both sides welcomed the very positive momentum in the India-EU relations. The External Affairs Ministry said in a statement that both sides reviewed engagements towards boosting trade and investment cooperation, including the timely signing and implementation of the India-EU Free Trade Agreement.

talks with Russia and Ukraine

The United States will begin talks with Russia and Ukraine in Abu Dhabi today to advance efforts towards a peace agreement, with a focus on ceasefire monitoring, territorial disputes and post-war security guarantees. Washington also plans to involve European partners, including Germany, France, Britain and Italy, along with NATO and the European Union, in the broader peace process. Discussions will also explore the possible role of sanctions in enforcing an agreement and ways to prevent a renewed conflict. However, Russia's agreement to expand the negotiating format has yet to be secured. No deadline has been set for a final agreement or a meeting between US President Donald Trump and the Russian and Ukrainian leaders.